

# పిడకలవేట!

కంచనపల్లి వెంకటకిషన్‌రావు

"రామలింగం, యీరోయినుకు ఫోనిస్తివా" అంటూ పొగాకు చుట్టను కల్చటి పెదాల మీద నాట్యం చేయించటం సేసి సిలింఫేర్ చూస్తూ అడిగాడు ప్రొడ్యూసర్ బొడ్డులింగం.

రామలింగం బొడ్డులింగం బామ్మర్ది. బొడ్డులింగం కొత్తగా తీసే కొత్త పిచ్చర్‌కు వోఇసాలింవార్తి. నాలుగు ఇంగిలీసు ముక్కలు తెలుసు కనుకా, నమ్మకస్తుడూ దగ్గర చుట్టమూ కనుక రామలింగాన్నే కుడిభుజంగా యేసుకున్నాడు.

"ఇచ్చాను బావా, కరెక్టుగా పది గంటలకు స్టూడియోకు వస్తానని అన్నది"

"కరంటుగానే సెప్పద్ది సెప్పటానికి. మూడ్రోజాల్నుంచి ముప్పతిప్పలు పెడుతున్నది, వస్త కూకుండు, వస్త కూకుండు అనుకుంట"

"వ్రౌతం చేసుకుంటున్నదట కదా"

"వియ్యవ్వ. అసలు సీగ్రరట్టు నీకేడ తెలుసుద్ది. ఆమె కారు డ్రైవర్ వుప్పేనేం జెప్పిండనుకున్నవ్ నిన్న..."

"ఏఁవన్నాడు"

"యీరోయిన్ తల్లికి సెడ్డా చారమంట. యీరోయిన్ బయట్కొయిన మూడ్రోజాలూ నూటింగూ గీటింగూ కానిసెల్."

"సావా, యీ 'సీగ్రరట్టు' నీకెట్లా తెల్సింది"

"వుప్పేనుకు నాలుగు నుక్కల అమురుతం పోయిస్తుంటేనికదా. అట్లాగైగ్గ ఆమె సిగ్రరట్టన్ని పేపి రికాడ్మలా యినిపిస్తడు."

"భలే అసాధ్యుడివి. అయితే ఆ విషయం ముందె ఏడవొచ్చుగా. మూడ్రోజులుగా స్టూడియో కిరాయిలు మిగిలేవి."

"సియవ్వ. గరతాచారమని పబిలిగ్గా సెపితే రేపియ్యాల్టికి పిచ్చర్ పేపర్సన్ని గబ్బుగొట్టవ్."

"వూఁ- అంతా మన ఖర్మ... యీ సినిమా వ్యాపారం కంటే దొంగ జంధ్యం వేసుకొని దినవారాలు పెట్టుకుంటే బావుండేది."

"మన పిచ్చర్ డబ్బులుగావి తిరిగొస్తె మన దినవారాలు మనమే అడ్వాన్సుగా పెట్టుకొని సావాలి."

ఆపాటికి సుట్టకాస్త ఆరిపోయింది. అప్పటికే మూడగ్గి పుల్లలు కాల్చేసిన బొడ్డులింగం మరో అగ్గిపుల్లను వేస్టు చేయ దల్చుకోలేక ఆ చుట్టను చిరాగ్గా నోట్లోంచి తీసి చేత పట్టుకున్నాడు.

"నియ్యవ్వ... సుట్టముండా ... పొడ్యూసరంటే నీక్కూడా మలకనేటే. పిటిక్కోసారారిపోతే నానేం బుద్ధి తక్కువో ణ్ణనుకుంటివా, మళ్లిమళ్లి ముట్టియ్యా

డానికి" అని సగంకూడా కాలని చుట్టని తీసి ఖరీదైన 'ఆ[స్ట్రే'లో పడేసాడు.

ఇంతలో టిఫినొచ్చింది.

"ఉరేయ్ శాత్రీ (శాస్త్రి కొచ్చిన ఖర్మ) నువ్వేదో కొత్త రకం ఆంలెట్ చేస్త వంటివే–" అన్నాడు ప్లేటువంకచూస్తూ.

"అవున్సార్– యివ్వాళ్ల ఫ్యూరీలోకి అదే చేసాను నోట్లో వేసుకుంటె కరిగి పోద్ది."

"నా యాపారంవే దివాలాగుంది. నోట్లో వేసుకుంటే కరిగిపోయే దాంతో ఆకలారుద్దా శాత్రీ" అంటూనే గుటక లేసుకుంటూ టిఫిన్ ముగించాడు బోడ్డు లింగం...

అవతల కారు రెడీగా ఉన్నట్టు హారన్ "పాఁవ్...పాఁవ్" అని మోగింది.

"రామలింగం ఆ కురుపుగాణ్ని చరుపు చరువు. అసలే కారుకు సెలవులేదు. ఆ బ్యాటీ నెందుకు అలా తగిలేస్తాడు" ('కురూప్' పేరుకొచ్చిన గ్రహణం అది).

"బావా– కరెక్టు టైముకు నువ్వేగా హారన్ వాయించ మన్నావ్"

"వాయించమంటే అపట్టు వాయించ డఁవేనేంటి"

రామలింగం కూడా ఆదరా బాదరా టిఫిన్ తినేసి బయట పడ్డాడు.

అద్దంలో మరోసారి గుబురు మీసాల్ని దువ్వుకుని బయటికొచ్చాడు బోడ్డులింగం

బామ్మర్ది ముందే వెళ్ళి అద్దెకార్లో కూర్చున్నాడు.

"సార్ కాస్త తొయ్యండి, యీ ముండా కారు కాస్తా గారేజీనుంచి బయటికొచ్చేసరికి అలసి పోయింది.–" డ్రైవర్ కురూప్ గొణి గాడు. రామలింగం మాత్రం కారు దిగలేదు.

"ఖర్మ–యీకారుకు కూడా స్టార్టింగ్ టబులుందీ"అంటూ దోతిచెంగు పైకెగ్గట్టి తోసాడు బోడ్డులింగం. చెమట లొచ్చాక గాని అది స్టార్టుకాలేదు.

"నియ్యవ్వ పైరంగు చూస్తే మిల మిల్లాడు తున్నది. బోనెట కింద ఇంజన్ బదులు రేకుడబ్బాలు పెట్టినట్టుందే బామ్మర్దీ, యీపట్నం సరుకంతా గింతేనేంది పైన పటారం, లోనలొటారం..."

"అంతేకాక..."బామ్మర్ది వంతపాడాడు.

ఎలాగైతేనేం కారు స్టూడియో చేరుకుంది అప్పటికే పది కావొస్తుంది. గేటు దగ్గర వాచ్‌మెన్ సలాంచేసాడు.

"నియ్యవ్వ... బామ్మర్దీ... యీ పుల్లయ్య కెంత యిదనుకున్నవ్ నేనంటె... ఎప్పుడొచ్చినా వంగొంగి సలాం చేస్తుం టడు" ('సిక్లా' పేరుకొచ్చిన అగచాట్లు)

బామ్మర్దికి సంగతి పట్టలేదు. 'హీరో యినొచ్చిందా రాలేదా, వస్తే టాపు హిట్టయ్యే పాట పిచ్చరైజ్ అవుతుంది ఈ రోజు..." అనే ఆలోచనలో వున్నాడు.


కారు-దిగాక అక్కడక్కడ సలాంలందు కుంటూ యిద్దరూ ఫ్లోర్ చేరుకున్నారు.

ఆ రోజు పల్లెటూరి సీను షూట్ చేయాల్సి వుంది. హీరోయిన్ పిడకలు చేస్తూంటుంది. విలన్ ఆమెను చూస్తూ పాట పాడుతుంటాడు. పాటయ్యాక కన్ను గీటుతాడు. హీరోయిన్‌కు వళ్ళు మండి పేడతీసుకుని విలన్ ముఖాన కొడుతుంది. అది కాస్త గురి తప్పాలనే తప్పి విలన్ చొక్కామీద పడుతుంది. అంతటితోకట్...

అప్పటికే సీన్ తయార్‌గా వుంది. అప్పటికే ఆవూ దూడా... ఆవు ముందు గడ్డి... ఆవు గడ్డి మేస్తూ వుంటుంది. దూడ పాలు తాగుతూ వుంటుంది.

అనుకున్న సమయానికి అరగంట ఆల స్యంగా హీరోయిన్ వచ్చింది, తల్లినెంటే సుకుని. విలన్ కొత్త ముఖం కనుక కరెక్టు టైమ్‌కే వచ్చాడు.

రికార్డు పెట్టేసి 'స్టార్ట్' అనడానికి ముందు డైరెక్టర్ హీరోయిన్ను పేడ

మృదువుగా... మధురంగా వికసించే సుగంధం.

ప్రతి క్షణాన్నీ చిరస్మరణీయం చేస్తుంది.

వాసు మరియు సైకిలు బ్రాండు అగరవత్తి.

ప్రకృతి మహత్యాన్నే మేము వశపరచు కొన్నాము...

ప్రకృతిసిద్ధమైన మంచు తాజాతనపు సుగంధం కోసం. ఈ అద్భుతానికి ఆధారం ఏమిటి?

సాంప్రదాయం! తరతరాలుగా సంప్రాప్తమైన అగరవత్తుల తయారీలో అనుభవం కి.

ఇహ సుగంధం...అది మా స్వంత సృష్టి! అహ్లాదకర మేళవింపుకు ఒక విశిష్టత ఉంది. ఆనందదాయకం.

మిమ్ము మంత్రముగ్ధుల్ని చేస్తుంది

ఎన్. రంగారావు & సన్స్.

619, హుంక్రట్ పీట్ రోడ్, పోస్టు బాక్సు 52, మైసూరు-570 004.

ఫోను.21227, టెలెక్స్ : 0846 : 219.

Sistas's NR-124 Tel/7

కలపమన్నారు. ఆయనకంలా నాచురల్‌గా వుండాలి.

"నాకు పేడంటే అసహ్యం. దాని వాసనంటేనే డోకు" అన్నది హీరోయిన్...

"డూపంటే నాకూ వస్తుంది డోకు" డైరెక్టర్ గుర్రుమన్నాడు.

హీరోయిన్ తల్లికి కూడా ఆ సీన్ చూసేసరికి కోపంవొచ్చింది.

"ఏవయ్యా, బొడ్డాసరా— వింత యాక్షనయితేసూాతం మా బొట్టి లో పిడకలు చేయిస్తావూ, నీ దుడ్డా నువ్వా



తగలడ" అంది హీరోయిన్ తల్లి బుస్సుమంటూ...

హీరోయిన్ తల్లి తొడగిచ్చి..."ష్ అమ్మా— అడిగినంత యిచ్చాడు కదా సగం తెలుపూ సగం నలుపూ, నోరెత్తామంటే కోపంవొచ్చి పీక నొక్కేస్తాడు... ఆసరే పల్లెటూరి బైతు" అంది...

దూరంనుంచి యీమాటలు సరిగ్గా వినని బొడ్డులింగం గొంతులో వినయంరంగరించుకుని "ఏంటమ్మా— ఏంకావాలి ?" అన్నాడు

"ఓ చెంబుడు కాఫీ తెప్పించండి" అంది హీరోయిన్.

"చెంబుడేం ఖర్మ, బిందెడు తెప్పిస్తాను. ఒరేయ్ జాంబూ వో యాడ్రె కపుల కాఫీ"

# పిడకల వేట

అంటూ బాయ్‌ని కేకేసాడు. ('జాకబ్' పేరుకొచ్చిన తంటా అంది.)

బాయ్‌ని కాఫీని పురమాయించి "అమ్మడూ, నువ్వు కాస్త పేడకలపడం మొదలెట్టమ్మా—సెట్టంతా రెడీ అయింది" అన్నాడు.

"నా కసయ్యం నేను కలపను"

"ఫర్వాలేదమ్మా, సహజంగా ఉండాలి కదా— పైగా కలర్ పిచ్చర్ గూడాను.

"ఉహూఁ"

బొడ్డులింగం ఇక లాభంలేదనుకుని నెమ్మదిగా డైరక్టర్ దగ్గరికి వెళ్ళి "ఏవయ్యా, డైరక్టేరూ, నువ్వయినా చెప్పు పిడకలు చేయకుండా ఎలాగయ్యా చేసినట్టు చూపడం"

బావుండదని, డైరెక్టర్ కూడా వకాల్తా పుచ్చుకున్నాడు. లాభంలేక పోయింది.

ఇక ఏదో వో ఉపాయం ఆలోచించాలని —"వో కిలో గోధుమపిండి తెప్పించండి" అని బొడ్డులింగాన్ని పురమాయించాడు.

"ఎందుకూ, యీరోయిన్ కాకలేసి పూరీలు చేయించమందా" బొడ్డులింగం బుర్ర వేడెక్కింది.

"అబ్బబ్బ, తెప్పించండి మీకుతెలియదు గాని, యీ కొత్త బొడ్డాసర్నతో యిదె గొడవ" విసుక్కున్నాడు.

"రామలింగం, విన్నావుగా అదేదో చూడు"— ఏఁవయ్యా, డైరకటేరూ గోధుమపిండొచ్చిందాకానూటింగ్ మొదలెట్టనట్టేనా."

"అక్షరాలా..." అంటూ నే స్క్రిప్ట్ తిరగేయసాగాడు:

పదినిమిషాల తర్వాత రామలింగం కిలో గోధుమపిండి తీసుకొచ్చాడు

"బావా, కిలో పిండికి పదిరూపాయలు" అన్నాడు ఏడుపు ముఖంతో

"అదేవిటి, అంతరేటు. మొన్నటి తుఫాన్లో దేశంలోని గోధుమ పిండంతా కొట్టుకుపోయిందా"

'దగ్గర్లో కొట్లేవీ లేవట స్టూడియో క్యాంటిన్‌లో వుంటే తెప్పించాను పూరీల గిరాకీ పోతుందన్నాడు బతిమిలాడి సిటీకి రానుపోను టాక్సీ చార్జీల కట్టిస్తే కిలో పిండి యిచ్చాడు వాడు"

"ఖర్మ... తీసుకెళ్ళి ఆ డైరకటేరు ముఖాన పొయ్యి" అన్నాడు నెమ్మదిగా.

డైరక్టర్ చెప్పడంతో గోధుమపిండిలో ఆకుపచ్చరంగు కలిపి ముద్దచేసి హీరోయిన్ చేతులకింత పూసాడు మేకప్ మాన్

"అలా పూస్తావేం పుండ్లకు మందు పూసినట్టు. ఇలాతే పిక్చర్లో సరిగ్గా కనిపించాలంటే ఇంత నాజూగ్గా పూస్తే కుదర్దు" అంటూ బావమర్ది రామలింగం పిండి తీసుకుని మనసుతీరా హీరోయిన్ చేతుల నిండా పూసాడు.

డైరకటేరు తెలివితేటలకూ, బావమర్ది ధైర్యానికీ బొడ్డులింగం బొడ్డదరనవ్వాడు.

"డైరక్టేరూ, యింక మొదలెడదామా."


"ఆగండాగండి .. ఎవర్నైనా ముందా పేడా పొట్టూ కలిపేసి వో పది పిడకలు చేసి పెట్టమనండి."

"అదేదో నువ్వే సూడాదూ"

"మెటిరియల్స్ సప్లై చేయడం మీ ధర్మం" డైరక్టర్ బుస్సుమన్నాడు

"కాదు, ఖర్మం... బావమర్దీ— యీ డెవరన్నా పిడకలుచేసే వాళ్ళున్నారేమో చూడు."

"బావా, అకస్మాత్తుగా కావాలంటే ఎలా— ఉండు." అని బయటికి పరుగు




# పిడకల వేట

తీసాడు. మరో పావుగంటకు వో అమ్మాయిని తీసుకొచ్చాడు రామలింగం.

"బావా యీ పిల్లకు వంద రూపాయలిస్తేగానీ పిడకలు చేయదట"

"ఏమిటీ, పిడకలు చెయ్యడానికి వందా, దాని బొంద- అక్కర్లేదు పొమ్మను-" బొడ్డులింగానికి బొడ్డులోంచి కోపం వచ్చింది.

ఆ అమ్మాయి లేడిపిల్లలా ఎగురుతూ వెళ్ళిపోయింది.

"డైరకటేరూ, ఎంత కష్టం తెచ్చిపెట్టావయ్యా మరెవర్నయినా చూడు"

"ఇక్కడెవరన్నా ఉన్నారా" అన్నాడు డైరక్టర్

ఎవరూ ముందుకు రాలేదు.

అప్పటికి బిందెడు కాఫీ యింకా రాకపోవడంవల్ల హీరోయిన్ తల్లికి టెంపరేచర్ పెరిగిపోయింది కాబోలు- "ఎవరొస్తారు బొడ్డొసరూ, దుడ్డు పెట్టలేనోడివి నువ్వే ఆవని వెయ్యరాదూ" అన్నది

అక్కడున్న వాళ్ళంతా నవ్వారు. నవ్వని దల్లా బొడ్డొసరూ, సదరు బామ్మర్దీను...

"ఏమిటి, చేయరాదను కున్నారేంటి-" అంటూనే సిల్కులాల్చీ చేతులు పైకి మడచి ధోతి చెంగులు పైకి చెక్కి పేడా పొట్టూ కలిపి అటూ యిటూగా రెండు పిడకలు చేసి కోపంగా పక్కన పెట్టి బోయి పక్కనవున్న బకెట్‌లోని నీళ్ళన్నీ వొలక బోసాడు. పేడంతా నీళ్ళమయం అయింది కళ్ళాపి తయారైంది. బొడ్డొసర్ కెటూ పాలుపోలేదు

"ఏవయ్యా, డైరకటేరూ- ఇప్పుడేం చేద్దాం"

"పిడకలు చేసారుగా యీ కొత్త బొడ్యాసర్సతో వచ్చిన చావేయిది ఇప్పుడు పేడకావాలే, ఎక్కణ్ణుంచి తెద్దాం"

"బావా, యీ జబ్బేడు పేడకు పదిహేను రూపాయలు తీసుకున్నాడు ఇప్పుడు అర్జంటుగా కావాలంటే ఎక్కణ్ణుంచి దొరుకుతుంది" మధ్యలోనే సదరు బామ్మర్ది వ్యాఖ్యానించాడు.

"డైరక్టెరూ, సీనుమార్చేయండి"

"సీనా, మార్చేయాలా... పిడకలు కొట్టడానికి పాటకూ లంకె పెట్టి "కొట్టూ కొట్టూ- కొట్టూ కొట్టూ" అనే పాట కోసం ఆ కవిగాణ్ణి చంపుకుతిని, పాటంతా రాయించి యిప్పుడు సీను మార్చాలా ... వీల్లేదు వీల్లేదంటే వీల్లేదు."

"కొట్టు కోవాల్సింది నెత్తి ఎలా" బొడ్డులింగం విచారించాడు.

హీరోయిన్. ఆవిడ తల్లీ అప్పటికే వచ్చిన బిందెడు కాఫీలో ఎన్ని కప్పుల కాఫీ ఉందో లెక్కెడుతున్నారు

"ఆవు నడ్డిమీద ఒక్కటెయ్యండి — పేడేస్తుంది" —ఎవరో అన్నారు.

బొడ్డులింగం తలెత్తి చూసాడు ఆ మాటలన్న దెవరోకాదు, విలన్...

"అబ్బ నా పిచ్చర్‌కు డూప్ అవసరం లేకుండా దొరికింది యీ యిలనొక్కడే" అన్నాడు.

మళ్ళీ నవ్వులు... ఒకటే నవ్వులు...

"బామ్మర్దీ, వో జబ్బేడు పేడదొరికే ఉపాయం చూడ్రాదూ"

తిరిగి రామలింగం బయటికి వెళ్ళాడు. పావుగంట తరువాత తిరిగొచ్చాడు

"బావా, జబ్బేడు పేడకు యాభై రూపాయలట"

'బావ'కు కళ్ళు తిరిగినట్టైంది ... కిలో పిండికి పదిరూపాయలు.. జబ్బేడు పేడకు పదిహేను రూపాయలు... పిడకలు చేస్తే వంద... భగవంతుడా, యీ రేటు అన్ని చోట్లా యిలాగే వుంటే పల్లెటూళ్ళో బానెడు గోచికి నోచుకోని వాళ్ళంతా మేడలు కట్టారూ... ప్... కలియుగం ... అంతకంటే ఏంలేదు..." అనుకున్నాడు

"సరే, తప్పేట్టులేదు యీ రేటులో కూడా దగ్గర పల్లెటూరుకి రానుపోను టాక్సీ చార్జీలు కలిసినట్టుంది తీసుకురా"

మరో పదినిముషాల్లో యాభై రూపాయలిచ్చి ఆ జబ్బేడు పేడ తెచ్చాడు రామలింగం.

ఎలాగోలా మూడు గంటలు ఆలస్యంగా అనుకున్న పాటమీద షాట్ పూర్తయింది

బొడ్డులింగంకారు తోసాక స్టార్టయింది

"బావా, ఎలాగైనా అనుకున్న పని అయిపోయింది" అన్నాడు సంతోషంగా బామ్మర్ది

"నియ్యవ్వ ఈ రోజు షూటింగ్ కావడానికి పిడకలు కూడా చేయాల్సొచ్చింది. ఈ సినిమా అంతా అయ్యేలోగా ఇంకెన్ని ఏషాలెయ్యాల్లో ఏమో" అంటూ ముందు సీట్లో కూలబడ్డాడు బొడ్డులింగం.

కురుపు నీలుగుతూ తోలుతుంటే కారు మూలుగుతూ ముందుకు సాగింది